జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 22 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 297 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

## ఉప్పల్ సమస్యలపై కోఆర్డినేషన్ మీటింగ్‌లో పరమేశ్వర్ రెడ్డి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో నాగోల్‌లో కీలక సమావేశం,

**ఉప్పల్, మే21, ప్రజాజ్యోతి :**
ఉప్పల్ నియోజకవర్గశీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులతో జరిగిన కోఆర్డినేషన్ సమావేశం లో ఉప్పల్ నియోజకవర్గశీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కీలక అంశాలపై మాట్లాడారు



**పద్మశాలి టౌన్‌షిప్ నీటి కష్టాలు**
"కాప్రా సర్కిల్ పద్మశాలి టౌన్‌షిప్‌లో ఏళ్ల తరబడి మంచినీటి కనెక్షన్లు ఇవ్వడం లేదు. 2400 కుటుంబాలు డంపింగ్ యార్డ్ పక్కన కలుషిత నీరు తాగుతున్నాయి. వెంటనే కనెక్షన్లు ఇవ్వాలి. శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక రిజర్వాయర్ నిర్మించాలి" అని డిమాండ్ చేశారు.

**ఉప్పల్ భగాయత్ ముంపు ప్రమాదం,**
" హెచ్ఎండిఏ 541 ఎకరాల్లో లేఅవుట్ వేసి స్టామ్ వాటర్ డ్రైన్, అవుట్ లెట్ నిర్మించలేదు. భారీ వర్షాలకు లేఅవుట్ మొత్తం మునిగే ప్రమాదం ఉంది. హెచ్ఎండిఏ , మున్సిపల్ కార్పొరేషన్ ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారు. యుద్ధ ప్రాతిపదికన హెచ్ఎండిఏ 541 ఎకరాలకు సమగ్ర వరద నీటి పారుదల వ్యవస్థ నిర్మించాలి" అని కోరారు.నాలా సమస్య - కాలనీలు ముంపులో "అంబర్‌పేట ఎస్ టి పి నుంచి ఉప్పల్ నల్ల చెరువుకు వచ్చే నాలా వరంగల్ హైవే వద్ద ఆగిపోయింది. నీరు నిలిచి దుర్వాసన, దోమలు, అనారోగ్యాలు. హెచ్ఎండిఏ వేసిన రెండు 900 ఎం ఎం పైప్‌లైన్లు భారీ వర్షాలకు సరిపోవు. దీంతో సరస్వతి నగర్, విజయపురి, లక్ష్మారెడ్డి కాలనీ, శాంతి నగర్ ముంపు ప్రమాదంలో ఉన్నాయి.ఉప్పల్ శేషసాయి నగర్ నుంచి మల్లికార్జున నగర్ మీదుగా నల్ల చెరువు వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మించాలి.భగాయత్ లేఅవుట్ మీదుగా నాలాకు సరైన అలైన్‌మెంట్ ఇవ్వాలి" అని స్పష్టం చేశారు,
"కాప్రా చెరువు, ఉప్పల్ నల్ల చెరువు, హెచ్ఎంటి చెరువు, రామంతాపూర్ పెద్ద చెరువుల అభివృద్ధి, సుందరికరణకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.150 కోట్లు మంజూరు చేసి పనులు చేపడుతున్నారు. ఉప్పల్ ప్రజల తరఫున ధన్యవాదాలు" అని తెలిపారు.ఈ సమావేశంలో
మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ,మల్కాజిగిరి డీసీపీ సుమతి మల్లా రెడ్డి,జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,అధికారులు పాల్గొన్నారు. "ఉప్పల్ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం" అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు,

## మల్కాజ్గిరి అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

### పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:**
నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్‌లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి కార్పొరేషన్‌లో తాగునీరు, డ్రైనేజీ, సెంట్రల్ లైట్స్, లా అండ్ ఆర్డర్, చెరువుల్లోకి మురుగు నీరు చేరడం వంటి సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం అవసరమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లక్ష్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి మల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్లు ప్రజాప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.




## రూ 7.90 కోట్ల ఆర్థిక మోసం




## పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామిని కలిసిన మద్ది చైతన్య రెడ్డి

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:**
పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి ను బుధవారం రోజున ఎల్బీనగర్ కాంగ్రెస్ యువజన నాయకులు మద్ది చైతన్య ఆధ్వర్యంలో యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పుదుచ్చేరి రాజకీయాల్లో చారిత్రాత్మక విజయాన్ని సాధించి 5వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చైతన్య రెడ్డి తన స్నేహితులు సాహిత్, విష్ణు, అభిషేక్ మరియు విన్నితో కలిసి పుదుచ్చేరి అసెంబ్లీకి వెళ్లి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువజన నాయకులు చైతన్య మాట్లాడుతూ సాధారణ ప్రజలకు చేరువగా ఉంటూ అభివృద్ధి దిశగా పనిచేస్తున్న రంగస్వామి తమకు ఆదర్శమని తెలిపారు. ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా కలుసుకుని అభినందించడం జీవితంలో మరపురాని మరియు ఎంతో ప్రేరణనిచ్చిన క్షణంగా నిలిచిందని వారు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.







## సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

### శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు

### మన సంస్కృతి, నదీ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం..

**ఇబ్రహీంపట్నం మే 21 ప్రజాజ్యోతి:**
"మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, నదీ జీవన విధానం ప్రపంచానికే ఆదర్శం. పవిత్రమైన నదీ పుష్కరాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయి" అని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన సరస్వతీ నది అంత్య పుష్కరాల ప్రారంభోత్సవ వేడుకలకు ఆయన మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖతో కలిసి హాజరయ్యారు. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి ప్రత్యేక పూజలు చేసి ఈ పవిత్ర పుష్కరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సరస్వతి దేవి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా విలసిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. మన సాంప్రదాయంలో సరస్వతీ నదికి అత్యంత స్థానం ఉందని తెలిపారు. జ్ఞానానికి, విద్యకు అధిదేవత అయిన సరస్వతీ అమ్మవారి అంత్య పుష్కరాల ప్రారంభ దినాన నదిని దర్శించుకోవడం, పూజలు నిర్వహించడం ఎంతో పుణ్యఫలమని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ పవిత్ర రోజుల్లో నదీ స్నానం ఆచరించడం వల్ల మానసిక ప్రశాంతత, పుణ్యగతులు సిద్ధిస్తాయని ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని వివరించారు. పుష్కరాల ప్రారంభాన్ని పురస్కరించుకుని నదీ తీరాన ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ నదికి అర్ఘ్యప్రదానం చేసి, హారతి ఇచ్చారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. "రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో చదువుల తల్లి జ్ఞానజ్యోతులు నింపాలి. రైతాంగం చల్లగా ఉండాలి. ప్రతి ఇల్లూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి. ప్రజలందరూ బాగుండాలనేదే నా నిరంతర తపన"అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు, వేద పండితులు, భక్తజనం ఈ యొక్క సరస్వతీ పుష్కరాల ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి

– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, మే 21,(ప్రజాజ్యోతి):** దేశ అభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకొని కొల్తూరులో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేశం, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ బసవ రెడ్డి, జైపాల్ రెడ్డి, అనంతరెడ్డి, గురువయ్య, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, యాదగిరి, అఖిలేష్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

– ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, మే 21(ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. దేశంలో ఆధునిక ఆర్థిక సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సాంకేతిక రంగ అభివృద్ధికి, యువతకు అవకాశాల కల్పనకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగాలకు బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుకుబీ ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బండ్లగూడ నాగోల్‌లో కుకుబీ ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ హార్కర వేణుగోపాల్ రావు హాజరై నిర్వాహకులతో కలిసి నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి ఆట స్థలాలు ఎంతో అవసరమని అన్నారు. పిల్లలు సురక్షిత వాతావరణంలో ఆడుకుంటూ ఆనందంగా గడిపే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ ప్లే జోన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యులు కలిసి సంతోషంగా గడిపే వేదికగా ఈ పార్టీ అరేనా నిలవాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నాగోల్ లో ఎల్ బీ నగర్, ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సిఐ మక్బుల్ జానీ, అక్షయ్, దినేష్, చందన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై పరిష్కారానికి అధికారులతో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సమీక్ష సమావేశం



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మల్కాజిగిరి పరిధి సమస్యలపై సమీక్ష అధికారులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలు నాగోల్ డివిజన్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సమస్యల సమీక్ష సమావేశంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా బైరామల్‌గూడా చెరువు అభివృద్ధికి పూర్తి నిధులు మంజూరు చేయాలని, హస్తినాపురం జంక్షన్ నుంచి సాగర్ కాంప్లెక్స్ వరకు మరియు ఆనంద్‌నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్లు నిర్మించాలని సూచించారు. వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక చర్యలు తీసుకుని స్టెరిలైజేషన్ కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. అలాగే బీఎన్‌రెడ్డి నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ, బీడీ రెడ్డి గార్డెన్ సమీపంలో నిలిచిపోయిన స్టార్మ్ వాటర్ డ్రైన్ పనుల పునఃప్రారంభం, ద్వారకా తిరుమల నగర్‌లో తాగునీటి పైప్‌లైన్ విస్తరణ, మాన్సూరాబాద్‌లో పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ వంటి అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గంలోని చెరువుల వద్ద ఎస్‌టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేసి సుందరీకరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

## 'ఇంటర్‌ఫేజ్-26' ప్రారంభించిన కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్



**హైదరాబాద్, మే 21 (ప్రజా జ్యోతి) :** కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ తమ ప్రతిష్ఠాత్మక సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 'ఇంటర్‌ఫేజ్ 2026' (6 క్రెడిట్స్)ను ప్రారంభించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండాపూర్ కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ ఆనంద్ బెతపూడి తోకలసి ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు-విద్యాసంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో కెరీర్‌కు అవసరమైన సిద్ధతను పెంపొందించే లక్ష్యంతో ఈ అనుభవాధారిత అభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులకు క్రమబద్ధమైన పరిశ్రమల అనుభవం, వ్యాపార సంబంధిత ప్రాయోగిక అవగాహన, వృత్తి నైపుణ్యాలను అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

– త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచన

**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ప్రధానంగా రెయిన్బో విస్టా వద్ద నిర్మితమవుతున్న ఎస్. టి. పి ప్లాంట్ పనులను పరిశీలించారు. దాదాపు పూర్తి కావస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో వందల కోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఫతేనగర్, కూకట్ పల్లి, బాలాజీనగర్ కెపిహెచ్బి, ప్రాంతాల్లో ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణ పనులు చేపట్టామని, ఇప్పటికే కొన్ని పూర్తయి అందుబాటులోకి వచ్చాయని, అతి త్వరలోనే మిగతావి కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. అలాగే ఆంజనేయ నగర్ చౌరస్తా అభివృద్ధి కొరకు నిధులు మంజూరైన విషయం గుర్తు చేసి, అధికారులకు త్వరగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆ ప్రాంతాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, జిహెచ్ఎంసి, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, మొదలుగు అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్యుడి నడ్డి విరుగుతుంది

– కార్పోరేట్ శక్తులకు కోట్ల రూపాయల ప్రజాధనం ధారాదత్తం చేస్తూ ప్రజలపై భారం మోపుతున్న మోడీ

– పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిందని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై గాంధీ భవన్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విలేకరుల సమావేశంలో విమర్శించారు. యూపీఏ హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారాలు వేయలేదని గుర్తుచేశారు. ముడి చమురు ధరలు తగ్గిన కేంద్రం ఎక్సైజ్, సుంకాలు సెస్సుల పేరుతో ప్రజలను దోచుకుంటోందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ ' డబులింజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలలో పాలన అద్భుతం, అమోఘం యావత్ దేశ అభివృద్ధి వికసిత్ భారత్ వైపు దూసు కెళ్తుంది. రాష్ట్రాల పాలనలో అన్ని రంగాల్లో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని ' ఊదరగొట్టిన ప్రసంగాలకు, మీడియా కల్పించిన విస్తృత ప్రచారం చూసి ప్రజలు నిజంగానే నమ్మారనిపిస్తోంది. ఆయా రాష్ట్రాలలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయని బీజేపీ పాలిత రాష్ట్రాలలో, కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయగంలో నడుస్తుందని మోడీ భజనపరులు కీర్తిస్తున్నారు అని అన్నారు. ఇదంతా చూసి ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే దేశమంతటా తిరుగుతూ దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది ప్రజలు దేశ భక్తిని చాటుకోవాలంటూ ఉచిత పొదుపు సూత్రాలను వల్లెవేస్తూ, ప్రజలు దుబారా ఖర్చును తగ్గించుకోవాలని కర్తవ్య బోధన చేసారని అని అన్నారు. దేశ ఆర్థిక క్లిష్ట పరిస్థితుల నుంచి గట్టెక్కించే తన కర్తవ్యాన్ని, తన దుబారా ఖర్చులను తగ్గించుకోవడం మర్చిపోయి ఈ ఆర్థిక సంక్షోభ భారాన్ని దేశభక్తితో సామాన్య ప్రజలు భరించాలని చేతులు దులుపుకోవడం తన పన్నెండేండ్ల పాలన పతనావస్థ స్థితికి చేరిందని చెప్తున్నట్లే. ఇప్పటికే రూపాయి విలువ రికార్డు




స్థాయిలో డాలర్ ఏ రూ. 96.90 వారం నుంచి బ్రేక్ లేకుండా పడుతున్న రూపాయి దిగజారి వందకు చేరువలో పతనా స్థితికి వెళ్తుంది. డాలర్ తో పోటీపడి ప్రపంచ ఆర్థిక రంగంలో అగ్రగామి దేశంగా ఎలా నిలుస్తుంది? 500 ట్రిలియన్ డాలర్లకు ఎప్పుడు చేరువవుతుంది? మనది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటూ విదేశాల్లో మోదీ గప్పాలు కొడుతూ తన అసమర్థతను ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు.

# నవభారత నిర్మాణానికి సాంకేతికతే పునాది అని నమ్మిన విజనరీ లీడర్.. భారతరత్న రాజీవ్ గాంధీ

– రాజీవ్ కలలుగన్న ఆధునిక, సాంకేతిక, సశక్త భారత నిర్మాణమే మనందరి లక్ష్యం కావాలి

– పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** భారతరత్న, స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా కేపిహెచ్బి కాలనీ రాజీవ్ సర్కిల్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆధునిక భారత సంస్కరణల సృష్టికర్త, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ప్రపంచం ముంగిట నేడు అగ్రగామిగా దేశం ఉందంటే నాడు విద్య, సాంకేతికత, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి మూల స్తంభాలు. ఐటీ రంగానికి పితామహుడుగా, టెలికమ్యూనికేషన్ విప్లవానికి ఆద్యుడుగా, దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడిగా రాజీవ్ గాంధీ ది ఎన్నటికీ చెరగని ముద్ర. గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కీలక సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ పాలన ఆచరణీయం. కేంద్రంలో ఉన్న బిజెపి యన్ డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరచి సంక్షోభంలో నెడుతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది. రాజీవ్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగిస్తాం. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని గెలిపించుకుంటాం కాంగ్రెస్ పార్టీ ద్వారా శక్తి వంచన లేకుండా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకొని వస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో బీజేపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్లు గోపిశెట్టి రాఘవేందర్, గంధం రాజు, డివిజన్ ల అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఫణింద్ర, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు రజిత, మారుతీ, పొడుగు అప్పారావు, కనకయ్య, నితీశ్ గౌడ్, వనజ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాళులు




**బోయిన్ పల్లి, మే 21. (ప్రజా జ్యోతి):** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం బాలంరాయి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ దేశంలో టెలికాం విప్లవం, కంప్యూటరీకరణకు పునాది వేసి 21వ శతాబ్దపు భారతానికి దిశానిర్దేశం చేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాలకు అధికారాలు అందించిన గొప్ప సంస్కర్తగా ఆయన సేవలను గుర్తుచేశారు. యువతకు 18 ఏళ్లకే ఓటుహక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ కలలుగన్న ఆధునిక, సాంకేతిక, సశక్త భారత నిర్మాణమే అందరి లక్ష్యంగా ఉండాలని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జగదీశ్వర్ అన్న యాదిలో,,,,



**ఉప్పల్, మే21, ప్రజాజ్యోతి :**19వ వర్ధంతి సందర్భంగా మందుముల జగదీశ్వర్ అన్నకు జోహార్లు జోహార్లు జగదీశ్వరన్నకు ముక్కోటి జోహార్లు మందుముల రాజన్నకు అయినవాల్లని కానివాళ్ళని కల్మషంలేదన్నకు అందరూ నా వాళ్ళే అంటూ ఆత్మీయతకలదన్నకు మాట ఇస్తే మడమతిప్పుడు స్నేహంచేస్తే ప్రాణమిస్తాడు తన మంచిమనసుకు కొదువలేదు తన మంచి మాటకు తిరుగులేదు జోహార్లు జోహార్లు జగదీశ్వరన్నకు పట్టువదలని విక్రమార్కుడు మందుముల రాజన్నకు నీ స్నేహం మరువనిది నీ ప్రేమ విడువనిది నేను బ్రతికినంత కాలం నీ గుర్తులు నా హృదయంలో నిలిచి ఉంటాయి నీ ప్రాణ మిత్రుడు వీరమల్ల అశోక్...


## జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహణ



**బోయిన్ పల్లి, మే 21.(ప్రజా జ్యోతి):** టెర్రరిస్టుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళి అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బోయినపల్లి ప్లేగ్రౌండ్ వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి జంపన ప్రతాప్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఓటుహక్కు వినియోగించుకునే వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం రాజీవ్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమన్నారు. పేదల సంక్షేమం కోసం పలు సంస్కరణలు అమలు చేయడంతో పాటు దేశంలో ఐటీ రంగ అభివృద్ధికి ఆయన పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమీల్, ముప్పిడి మధుకర్, హరికృష్ణ, కరణ్ సింగ్, గుడ్డుభాయ్, సాయిబాబా యాదవ్, వాసు గౌడ్, సత్యనారాయణ, దాఫేదార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలు మరువలేనివి





- ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది రాజీవ్ గాంధీనే
- పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుంది
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 21 (ప్రజా జ్యోతి) :** దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కూకట్ పల్లి నియోజకవర్గంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కెపిహెచ్బి కాలనీ మలేషియా టౌన్షిప్ సర్కిల్లోను, బాలానగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలో ముందుగా సంస్కరణల రంగంలో, ఐటి సెక్టార్లో విప్లవాత్మక మార్పులు చేపట్టింది రాజీవ్ గాంధీ అని అన్నారు. నాడు ఆయన చేపట్టిన సంస్కరణల కారణంగానే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగానే కాంగ్రెస్ పాలన కొనసాగేదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వ ఏర్పడుతుందన్నారు. ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని రమేష్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే ఎమ్మెల్యే పాకులాట.. త్వరలో అధికారుల తిరుగుబాటు!

- తొంభై% అభివృద్ధి జరిగిందన్నవి కేవలం ప్రగల్భాలే
- అదే నిజమైతే చెరబండరాజునగర్ శ్మశానవాటిక ఎందుకు బాగుపడలేదు?
- పర్యటనల పేరుతో అధికారుల వేధింపు..ఇది మంచి సంప్రదాయం కాదు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ఆగ్రహం

**బాలానగర్, మే 21 (ప్రజా జ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో 90% అభివృద్ధి పూర్తయిందంటూ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని, కేవలం ప్రజల్లో తన ఉనికిని కాపాడుకునేందుకే ఆయన ఆరాటపడుతున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పర్యటనల పేరుతో ఎమ్మెల్యే అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియా కి విడుదల చేసిన ఓ ప్రకటన లో మాట్లాడుతూ ఎమ్మెల్యే తీరును, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఘాటుగా విమర్శించారు.

**అభివృద్ధి జరిగితే.. శ్మశానం ఎందుకు మారలేదు?**

నియోజకవర్గంలో 90% అభివృద్ధి జరిగిపోయిందని, ఇంకా పది శాతం మాత్రమే మిగిలి ఉందని ఎమ్మెల్యే కృష్ణారావు ప్రతినిత్యం మైకుల ముందు భాషణాలు ఇస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారు. మరి ఆయన చెప్పే ఆ 90 శాతం అభివృద్ధి చెరబండరాజునగర్ శ్మశాన వాటికలో ఎందుకు జరగలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని యుగంధర్ రెడ్డి నిలదీశారు.



అభివృద్ధికి నోచుకోని ఆ శ్మశానవాటిక గురించి ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, బాలానగర్ మాజీ కార్పొరేటర్ మాట్లాడటం అత్యంత హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్నాళ్లు అధికారంలో ఉండి చేసిందేమీ లేదని, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం వీధుల వెంట పర్యటిస్తూ డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.

**నివురుగప్పిన నిప్పులా యంత్రాంగం**

నియోజకవర్గంలో అంతా అభివృద్ధి జరిగిపోయిందని స్వయంగా చెబుతున్న ఎమ్మెల్యే మళ్లీ పర్యటనల పేరుతో అధికారులను ఎందుకు వెంట తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని యుగంధర్ రెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే కృష్ణారావు వ్యవహార శైలి పట్ల అధికారులు ఇప్పటికే తీవ్ర విసుగు చెందారు. కేవలం తన రాజకీయ మనుగడ కోసం వారిని వాడుకోవడం మంచి సంప్రదాయం కాదు. అధికార యంత్రాంగం అంతా ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉంది. ఎమ్మెల్యే వేధింపులు భరించలేక వారు ఏ క్షణంలోనైనా ఆయనపైకి తిరగబడే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఆ తిరుగుబాటు త్వరలోనే జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

**కాంగ్రెస్ హయాంలోనే కోట్లాది రూపాయలతో పనులు**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే నిజమైన అభివృద్ధి జరుగుతోందని యుగంధర్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు కేటాయించి, కూకట్‌పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతోందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. పనికిమాలిన పర్యటనలు మాని, ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

## స్పార్క్ డెంటల్ క్లినిక్ ప్రారంభం ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, మే21,ప్రజాజ్యోతి :**ఉప్పల్‌లోని స్వరూప్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్ డెంటల్ క్లినిక్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారుఈ కార్యక్రమంలో క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ పి. ప్రీతి, డాక్టర్ జె. సౌజన్య ఎమ్మెల్యే కు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండడం ఎంతో ముఖ్యమని, ఉప్పల్ ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో డెంటల్ క్లినిక్ ప్రారంభం కావడం ఆనందకరమని అన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్ పనులు పరిశీలన

**బాలానగర్, మే 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభనా కాలనీ రోడ్ నెంబర్ 5 లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ పనులను గురువారం మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. గతంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చేతుల మీదుగా ఈ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన జరిగింది. ప్రజలకు కలుషితం లేని తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారని సతీష్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, శోభనా కాలనీ వాసులకు మంచినీరు, కలుషిత నీరు వస్తుందని స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చినందున వారి సమస్యని తీర్చడమే మా లక్ష్యమని అన్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం లోపు పనులు పూర్తయితే కాలనీవాసులకు ఎంతో మేలు జరుగుతుందని



తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఫతేనగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని పండాల సతీష్ గౌడ్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు రంగ, సుబ్రమణ్యం నాయుడు, కొండల్, సాయి నాథ్ గౌడ్, రాజేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## కోకోబి ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బండ్లగూడ నాగోల్‌లో కోకోబి ప్లే జోన్ అండ్ పార్టీ అరేనా నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ హర్కర వేణుగోపాల్ రావు హాజరై నిర్వాహకులతో కలిసి నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి ఆట స్థలాలు ఎంతో అవసరమని అన్నారు. పిల్లలు సురక్షిత వాతావరణంలో ఆడుకుంటూ ఆనందంగా గడిపే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ ప్లే జోన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యులు కలిసి సంతోషంగా గడిపే వేదికగా ఈ పార్టీ అరేనా నిలవాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం నాగోల్ లో ఎల్ బీ నగర్, ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సిఐ మక్బుల్ జానీ, అక్షయ్, దినేష్, చందన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగుంట్ల ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన కైతాపురం జితేందర్



**శేరిలింగంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గా నియమితులైన ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బీసీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీసీలకు సంక్షేమ పథకాలు,వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో కేవలం బీజేపీ ఆధ్వర్యంలో బీసీలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ,బీజేపీ మాజీ కౌన్సిలర్ రమణయ్య,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ మరియు బీజేపీ నాయకులు మనీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సలహాదారు వీహెచ్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

- మహిళా సాధికారతకు విజయలక్ష్మి కృషి చేయాలి: శ్రీగణేష్





**బోయిన్ పల్లి,మే 21.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గద్వాల్ విజయలక్ష్మి కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా, బాధిత మహిళలకు అండగా విజయలక్ష్మి పదవీకాలం చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళల రక్షణ, సంక్షేమానికి మహిళా కమిషన్ ద్వారా మరింత న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర సలహాదారు (బీసీ వెల్ఫేర్ & డెవలప్‌మెంట్)గా నియమితులైన సీనియర్ నాయకుడు వి హనుమంతు రావు ను ఎమ్మెల్యే శ్రీగణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీసీల ఆశాజ్యోతిగా, వెనుకబడిన వర్గాల గొంతుకగా వి. హనుమంతరావు గారి అనుభవం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశ కోసం ఉగ్రవాదుల చేతిలో రక్తం చిందించి బలిదానమైన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నీ ప్రజలు మరువలేరు

- కాంగ్రెస్ ఓబిసి రాష్ట్రీయ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 21(ప్రజా జ్యోతి ):** జగదీర్ గుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం రక్తం చిందించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశం సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఉండటానికి రాజీవ్ గాంధీ కృషి చేశారని యువత రాజకీయాల్లో రావాలని 19 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించాలని గ్రామ అభివృద్ధి దేశ దేశాభివృద్ధి అని గ్రామపంచాయతీలను ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు దేశంలో అనేక సంస్కరణలు తెచ్చి ప్రజల పక్షాన నిలబడి పని చేశారని ఉగ్రవాదుల దాడిలో రక్తం చిందించి దేశం కోసం దేశ ప్రజల కోసం బలిదానం అయ్యారని అన్నారు వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం రాజీవ్ గాంధీ రాజ్యం ప్రజారాజ్యం కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారు రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకులకు తిరుపతమ్మ జయమ్మ తదితరులు పాల్గొని ఘనంగా వర్ధంతి నిర్వహించి నివాళు లర్పించారు

## పింకేష్ కుమార్ దుండిగల్ సర్కిల్‌లో జనగణన పనులపై సమీక్ష నిర్వహణ



**కుత్బుల్లాపూర్ మే 21(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్, ఐఏఎస్ దుండిగల్ సర్కిల్‌ను సందర్శించి, జనగణన కార్యక్రమంపై అన్ని నోడల్ అధికారులు మరియు సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడం, సమాచారం సక్రమంగా నమోదు చేయడం వంటి అంశాలపై అవసరమైన సూచనలు జారీ చేశారు.అనంతరం జోనల్ కమిషనర్ ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఎన్యూమరేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే పనులు ఖచ్చితత్వంతో మరియు సమర్థవంతంగా జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించి, సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకట మణి కరణ్ , ఏ ఎం సి లక్ష్మయ్య, ఏసీపీ శ్రీనివాస్, డి వై ఈ ఈ అన్వేష్ రెడ్డి, ఎ ఈ సురేందర్ నాయక్, సెన్సస్ సూపర్వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్


ఆధునిక భారత స్వాప్నికుడు, సంస్కరణల సృష్టికర్త, మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 21(ప్రజా జ్యోతి ):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక, రంగాల్లో మరియు ఐటీ , టెలికమ్యూనికేషన్ రంగాల్లో భారత దేశంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి భారతదేశ అభివృద్ధికి కృషి చేశారని, అతి పిన్న వయసులోనే భారత ప్రధానిగా బాధ్యతలను చేపట్టి అనేక రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎయిర్ టెల్ ప్రయారిటీ పోస్ట్ పెయిడ్ ప్రారంభోత్సవం

-ఎండి, సీఈవో శశ్విత్ శర్మ ఎయిర్టెల్ ఇండియా



**శేరిలింగంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):** ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ ప్రారంభోత్సవం గురించి మీకు తెలియజేయడానికి నేను చాలా సంతోషిస్తున్నాను .రద్దీగా ఉండే మార్కెట్‌లో, ట్రాఫిక్ జామ్‌లో లేదా ఏదైనా పనిలో ఉన్నప్పుడు, వీడియో కాల్ చేయడం, ఈమెయిల్ డౌన్‌లోడ్ చేయడం లేదా ఫోటో అప్‌లోడ్ చేయడంలో కొన్నిసార్లు ఎంత ఇబ్బంది పడుతుంటారో మీలో చాలామంది మాకు తెలియజేశారు.ఇది సమస్యను మేము పరిష్కరించాలని ఎంతో కాలంగా చూస్తున్నాము. అందుకే మేము ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్‌ను ప్రారంభించాము.రద్దీగా ఉండే ప్రాంతాలలో కూడా మీకు స్థిరమైన అనుభవాన్ని అందించడానికి ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ ప్రత్యేకంగా రూపొందించబడింది. స్లైసింగ్ అని పిలువబడే మా 5+ నెట్‌వర్క్‌కు చేసిన తాజా అప్‌గ్రేడ్ ద్వారా ఇది సాధ్యమైంది.స్లైసింగ్ అనేది పాశ్చాత్య ప్రపంచంలోని అనేక ఇతర ప్రాంతాలలో ఇప్పటికే ప్రవేశపెట్టబడిన ఒక సామర్థ్యం,ఇప్పుడు మేము దీనిని భారతదేశంలో మీకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. స్లైసింగ్ అనేది నెట్‌వర్క్‌ను మెరుగుపరుస్తుంది, తద్వారా ఈ అదనపు సామర్థ్యాన్ని మా పోస్ట్‌పెయిడ్ ప్రయారిటీ కస్టమర్‌లకు మాత్రమే ప్రత్యేకంగా అందించాలనుకుంటున్నాము. దీనిని ఎలా పొందాలి?ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ మా అన్ని పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లలో అందుబాటులో ఉంది. మీరు ఇప్పటికే పోస్ట్‌పెయిడ్‌లో ఉన్నట్లయితే,మీరు ఆటోమేటిక్‌గా ఈ ప్రయోజనాన్ని పొందుతారు. మీరు ప్రస్తుతం ప్రీపెయిడ్ ప్లాన్‌లో ఉన్నట్లయితే, ఎయిర్‌టెల్ యాప్‌ను సందర్శించడం ద్వారా; లేదా సమీపంలోని ఎయిర్‌టెల్ స్టోర్‌కు వెళ్లడం ద్వారా మీ ప్లాన్‌ను పోస్ట్‌పెయిడ్‌కు అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు.మీరు దీనిని ఎలా అనుభవించవచ్చు?మీరు ఈ ప్రయారిటీ సేవను 5జి స్టాండ్ అలోన్ ఎనేబుల్ చేయబడిన ఏ స్మార్ట్‌ఫోన్‌లోనైనా పొందవచ్చు.మీ హ్యాండ్‌సెట్ కొత్త సాఫ్ట్‌వేర్ వెర్షన్‌లో ఉండాలి.ఒకవేళ అలా కాకపోతే, మీ ఫోన్‌లోని 'సెట్టింగ్స్' విభాగంలో పెండింగ్ యాక్షన్ అని కనిపిస్తుంది.ఎయిర్‌టెల్ యాప్‌ను సందర్శించడం ద్వారా,ఎయిర్‌టెల్ ప్రయారిటీ సేవల కోసం మీ ఫోన్ సిద్ధంగా ఉందో లేదో కూడా మీరు నిర్ధారించుకోవచ్చు. దీనిపై మీ అభిప్రాయాలను, అలాగే మేము మెరుగుపరచుకోవాల్సిన లేదా మీకు మరింత మెరుగ్గా సేవలు అందించగలిగే ఏవైనా అంశాలను తెలుసుకోవాలని నేను ఆశిస్తున్నాను. హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఆసరా పెన్షన్ల అప్డేట్‌పై అవగాహన కార్యక్రమం



**బోయిన్ పల్లి, మే 21.(ప్రజా జ్యోతి):** కాకగూడలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో తిరుమలగిరి మండల కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం ఆసరా పెన్షన్ల అప్డేట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసరా పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడు తమ పెన్షన్ వివరాలను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని అధికారులు సూచించారు. అప్డేట్ చేయని పక్షంలో పెన్షన్లు నిలిచిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన వివరాలు తెలియజేశారు.



## మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి,

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**ఉప్పల్, మే21, ప్రజాజ్యోతి :** నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిర్వహించనున్న సమీక్ష సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. నియోజకవర్గాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశం

**ఉప్పల్, మే21, ప్రజాజ్యోతి :** గురువారం ఉప్పల్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఉప్పల్ సర్కిల్ ఆఫీసులో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు లక్ష్మారెడ్డి ఉప్పల్ శాసనసభ్యులు జోనల్ కమిషనర్ ఉప్పల్ జోన్ రాధిక గుప్తా డి ఆర్ డి ఓ మేడ్చల్ డిస్ట్రిక్ట్ సాంబశివరావు స్పెషల్ ఆఫీసర్ ,ఉప్పల్ సర్కిల్ డి సి శైలజ ఆర్టీవో అధికారి రవీందర్ రెడ్డి ఎంఈఓ రామారావు ఉప్పల్ ఎం ఆర్ ఓ పూల్ సింగ్ చౌహన్ మొదలగు అధికారులందరూ హాజరయ్యారు. ఈ అతిధులందరినీ వేదికపైకి పిలిచి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగినది. తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతమైన జయ జయహే జనని జయకేతనం అనే పాటను ఈ కార్యక్రమంలో ప్లే చేయడమైనది. ఉప్పల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సందేశం చదివి వచ్చినవారికి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రతి డిపార్ట్మెంట్లో జరిగిన అభివృద్ధి పనులు పలు కార్యక్రమాలు సంక్షేమ పథకాలు మొదలగు అంశాల గురించి ఉప్పల్ సర్కిల్ డిసి శైలజ అందరికి వివరించడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ నియోజక వర్గ ఎమ్మెల్యే ఈ నియోజక వర్గంలో ఇప్పటి వరకు జరిగిన పలు అభివృద్ధి పనులపై ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షలో భాగం గా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులందరూ ఎమ్మెల్యే సూచించిన పలు అంశాలను జాగ్రత్తగా స్వీకరించి తొందర్లోనే పరిష్కారం



చూపిస్తామని ఎమ్మెల్యే తో చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే తో బోరు పర్మిషన్ల గురించి ఇబ్బంది ఉందని చెప్పారు ఈ విషయంపై ఎమ్మెల్యే ఎమ్మార్వో ను అడగగా వారు తక్షణమే స్పందించి బోర్ పర్మిషన్లు తొందరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ ఏఈ ని అడగగా అతను స్పందించి ఎమ్మెల్యే కు ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ మూడు రకాలుగా లబ్ధిదారుల జాబితా ఉందని తెలిపారు ప్రస్తుతం ఎల్ వన్ జాబితా లబ్ధిదారులు ఎంక్వయిరీ నడుస్తుందని త్వరలోనే వారికి మంజూరు పత్రాలు అందజేస్తామని తెలిపినారు ప్రభుత్వ స్కూల్ ల గురించి ఎంఈఓ రామారావును అడగగా ప్రస్తుతం ప్రభుత్వ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం పెడుతున్నామని తెలిపినారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ సర్కిల్ కాప్రా సర్కిల్ నాచారం సర్కిల్ లకు సంబంధించిన 66 మహిళా సంఘాలకు 6 కోట్ల 66 లక్షల రూపాయలు బ్యాంకు రుణాలకు సంబంధించి శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి చెక్కు రూపంలో మహిళా సంఘాలకు అందజేయడమైనది.



కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి ఉప్పల్ ఎమ్మార్వో ను అడగగా ప్రస్తుతం 33 మంది లబ్ధిదారులు చెక్కులు ఉన్నాయని చెప్పారు. అంతేకాకుండా గత మూడు సంవత్సరముల నుండి ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి పథకానికి సంబంధించి ఏ ఇయర్ ఎంతమందికి చెక్కులు ఇచ్చాము అనేది తెలియజేశారు

ఈ కార్యక్రమానికి మహిళా సంఘాలకు సంబంధించిన అధ్యక్షురాలు సెక్రటరీలు సీనియర్ సిటిజన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ పబ్లిక్ రిప్రజెంటీటివ్స్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి కి జోనల్ కమిషనర్ రాధికగుప్తాకు ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ డి ఆర్ డి ఓ మేడ్చల్ డిస్ట్రిక్ట్ సాంబశివరావు కు ఎంఈఓ రామారావు కు ఆర్టిఓ రవీందర్ రెడ్డి కి ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ కు హాజరైన మిగతా అధికారులకు డిప్యూటీ కమిషనర్ శైలజఅందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు,

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం:పీఏసీ చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి):** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను జలమండలి అధికారులు సీఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని,రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ ఆదేశించడం జరిగినది.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని,రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు,సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై,నాణ్యమైన,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని,ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం. శ్రీనివాస రాజు, సీఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, యండి ఇబ్రహీం,కాజా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజాపాలన జిల్లాస్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

జిల్లా స్థాయి పలు శాఖల అధికారులకు ఆదేశాలు

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి.



**ఇబ్రహీంపట్నం మే 21 ప్రజాజ్యోతి:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నేడు శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్మయి గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

## తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తాండ్ర శ్రీనివాస్ రావు



**అల్వాల్ మే 21 (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి జాగృతి మాజీ అధ్యక్షుడు, మాజీ జీహెచ్ఎంసీ కో-కన్వీనర్, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా రాష్ట్ర పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తాండ్ర శ్రీనివాస్ రావు తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# చట్ట వ్యతిరేక పనుల్ని వెంటనే నిలిపివేయాలి

- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు
- హామీలకై ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధం కావాలి
- మరో మారు సమావేశమైన ఫార్మా బాధిత రైతులు
- 'మా భూములు మాక్కావాలి' అని నినదించిన రైతులు
- స్టే ఉన్న భూముల్లో పనులు ఎలా చేపడతారు?



యాచారం, మే 21 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న చట్ట వ్యతిరేక పనుల్ని వెంటనే నిలిపివేయాలని ఫార్మా జీవో రద్దు చేయాలని ఏది ఏమైనా మా భూములు మాకు కావాలని రైతులు పెద్ద ఎత్తున మరో మారు నినదించారు. ఫార్మా బాధిత గ్రామమైన మేడిపల్లిలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల ఫార్మా బాధిత రైతులు, కూలీలు గురువారం మరో మారు సమావేశమయ్యారు. కమిటీ సభ్యులు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఉన్న ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు ఈ ప్రాంతంలో ఫార్మసిటీ రానివ్వమని రైతుల భూములు సేకరించకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఫార్మా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తూనే ఉందని అన్నారు. నాడు కాంగ్రెస్ నేతలు రైతులకు ఇచ్చిన హామీలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఫార్మాసిటీ కోసం భూములు ఇవ్వని రైతులని ఏళ్ల తరబడిగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని తమ ఆవేదనను వెలిబుచ్చారు. కోర్టు స్టే ఉన్న పట్టా భూముల్లో కూడా అధికారులు భూముల్ని చదును చేస్తున్నారని ఈ క్రమంలో ఓ రైతు భూమి చదును చేస్తుండగా వెంటనే పనులు నిలిపి వేయించామని చెప్పారు. ఇప్పటికే సేకరించిన భూములతో ఉపాధిని కోల్పోయామని మరిన్ని భూములు బలవంతంగా లాక్కుంటే ఈ ప్రాంత రైతుల ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు భవిష్యత్ కార్యాచరణ మేరకు ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ కి ఘన నివాళులర్పించిన వి జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి,మే 21 (ప్రజాజ్యోతి): యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన దృవతార,ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి ,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,ప్రజలతో కలిసి మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కేఫ్ నందు నాయకులు రవి కుమార్ నాయీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహానేతకు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఓటు వేసే వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం,పంచాయతీ రాజ్‌ను బలోపేతం చేయడం,టెలికాం మరియు ఐటీ విప్లవం,కంప్యూటరైజేషన్ కార్యక్రమాలు,శాంతి ఒప్పందాల కొనసాగింపు,మహిళా సాధికారత,సార్వత్రిక రోగనిరోధక కార్యక్రమం మరియు సమ్మిళిత విద్యపై ప్రాధాన్యతతో కొత్త విద్యా విధానం వంటి ఆయన అనేక ముఖ్యమైన కార్యక్రమాలు దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయని ,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. అంతేకాక తన తల్లి అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అలీ,బాష్పాక యాదగిరి,నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వర్ రావు,శేఖర్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,మన్నేపల్లి సాంబశివ రావు,ప్రభాకర్ రెడ్డి,కనకమామిడి నరేందర్ గౌడ్, రాములు గౌడ్,నర్సింహ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్, మిరియాల ప్రీతం,రాజేష్,శివ కుమార్,విష్ణు,పద్మ రావు, సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,వెంకట్ రెడ్డి,సాదిక్, జావేద్,రామచందర్ గౌడ్,నరేందర్ ముదిరాజ్,గోపాల్ నాయక్,శంకర్ గౌడ్,చిన్న,కార్తీక్ గౌడ్, రిజ్వాన్,అలీ మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత,జయ ,శాంత తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి పేరుతో ఊపిరితీస్తే ఊరుకోము

- ఏకో టౌన్షిప్ పేరుతో సిద్దాపూర్ లో డంపు యార్డ్ నిర్మాణంపై ప్రజల ఆందోళన
- వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి అందజేసిన పలు గ్రామాల ప్రజలు
- ప్రజల అభీష్టం మేరకే నిర్ణయాలు ఉంటాయన్న ఎమ్మెల్యే.
- ప్రభుత్వం దృష్టికి ప్రజల స్పందన తెలియజేసి, డంపు యార్డ్ రాకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



కొత్తూర్ మే 21 (ప్రజా జ్యోతి): పారిశ్రామికీకరణ అభివృద్ధి.. స్థానికులకు ఉపాధి పేరుతో గత ప్రభుత్వం మా నుండి భూములు తీసుకుంది.. స్థలాలు పోయినా ఉద్యోగాలు వస్తాయన్న ధీమాతో వారి నిర్ణయానికి అడ్డు చెప్పలేదు. ప్రస్తుతం ఆ భూములను పరిశ్రమల స్థాపనకు కాకుండా ఏకో టౌన్షిప్ పేరుతో చెత్త డంపు యార్డు కోసం అప్పగిస్తే చూస్తూ ఊరుకోబోమని సిద్దాపూర్ గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాలైన ఏనుగుమడుగు తండా, కొడిచెర్ల తండా, ఎస్బి పల్లి, కొడిచర్ల, ఇనుముల్నర్వ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామ శివారులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఏర్పాటు చేసిన సుమారు 340 ఎకరాల టీజీఐఐసీ స్థలాన్ని ఏకో టౌన్షిప్ కోసం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఎస్బీపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏకో టౌన్షిప్ రాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతోను దీనిపై చర్చించినట్లు పేర్కొన్నారు. షాద్నగర్ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని మంత్రితో చెప్పినట్లు ఆయన వివరించారు. ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. దీనిపై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.

**భూములను తిరిగి ఇవ్వండి**

**ఎల్లారం శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**

పరిశ్రమలకు కాకుండా డంపింగ్ యార్డ్ కు భూములను కేటాయిస్తే ఊరుకోబోము. ఉపాధి కల్పించలేని సమక్షంలో భూములను రైతులకు తిరిగి ఇచ్చేయండి. ఉపాధి పేరుతో ప్రజల ఊపిరి తీయాలని చూస్తే సహించేది లేదు.

**ఆ శాస్త్రీయత ఏదో అక్కడే వెలగబెట్టండి**

**ఎస్బిపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**

జవహర్ నగర్ డంపు యార్డు నిర్వహణ భారం కావడంతో దానిని సిద్ధాపూర్ కు తరలించేందుకు నిర్ణయించారు. ఇక్కడి ప్రజలను ఒప్పించేందుకు చెత్త నిర్వహణకు ఏకో టౌన్షిప్ పేరుతో కొత్త నిర్వచనాన్ని తెరపైకి తెచ్చారు. దీని అర్థం శాస్త్రీయ పద్ధతిలో చెత్తను నిర్వీర్యం చేయడం. ఆ పద్ధతి ఏదో అక్కడే చేసుకుంటే ట్రాన్స్పోర్ట్ ఖర్చులు మిగులుతాయి. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ సర్పంచ్ బస్సు నాయక్, ఎమ్మె శ్రీశైలం, ఎమ్మె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏ పీ సి టీ తెలంగాణ రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించిన ఎం రుషికి సన్మానం

పార్లమెంట్ సభ్యులు బిజెపి నాయకులు ఈటల రాజేందర్

చిలుక నగర్ డివిజన్ బిజెపి నాయకులు తెలంగాణ సంపత్



ఉప్పల్, మే 21,ప్రజాజ్యోతి : EAPCET – 2026 ఫలితాల్లో అత్యంత ప్రతిభను కనపరిచి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించిన చిలుకానగర్ డివిజన్ వాస్తవ్యురాలు విద్యార్థిని ఎం.రుషి ని సన్మానించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ చిలుక నగర్ డివిజన్ నాయకులు తెలంగాణ సంపత్. ప్రతిభకు స్థాయి, అంతస్తు, హోదా ఇవేవీ ముఖ్యం కాదని, సాధించాలనే తపన, ఆకాంక్ష పట్టుదల ఎంతటి విజయాన్నైనా సాధించి పెడతాయని నిరూపించిన విద్యార్థిని రుషి ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి అని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ లోని విద్యార్థులు విద్యార్థిని రుషిని ప్రేరణగా తీసుకొని తమ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ నాయకులు తెలంగాణ సంపత్ పాల్గొన్నారు

# రాంపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్



తలకొండపల్లి మే21 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నాయకులు,రైతులతో కలిసి రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ గురువారం ప్రారంభించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం అందించే మద్దతు ధరలకే అమ్ముకోవాలని రైతులకు సూచించారు.మధ్యవర్తుల అవసరం లేకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను విక్రయించవచ్చని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా ప్రభుత్వం అందించే మద్దతు ధరకే రాంపూర్ గ్రామంలో మహారాజా గోదాము వద్ద వితరణ చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజ్,హనుమాన్ టెంపుల్ చైర్మన్ మధు వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్లు శ్రీనివాస చారి,భీమమ్మ యాదయ్య,మాజీ ఎంపిటిసి కటికల మణెమ్మ యాదయ్య,వార్డు సభ్యులు కాకి రాము,సప్పిడి సునీత తనయుడు శివ,మహారాజా సొసైటీ డైరెక్టర్ పెద్ద హరి మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,రెడ్డి సంఘం చైర్మన్ చిన్న హరి మోహన్ రెడ్డి,పద్మమ్మ,బచ్చు మనోహర్,యామ లక్ష్మణ్,విష్ణు,పాండు రెడ్డి,పెద్ద మల్లయ్య,మల్లేష్,రొయ్యల మహేష్,శివ, మహమాలి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు..

## ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిసిన బిజెపి ప్రతినిధులు



ఉప్పల్, మే21, ప్రజాజ్యోతి : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని ఎం,ఎం,సి, కార్యాలయం లో బిజెపి ప్రతినిధి బృందం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, గౌరిగే కృష్ణ,, పోతగోని గోపాల్ గౌడ్ అంబటి వెంకటాచలం , తిండేరు హనుమంతరావు, జి .రవీందర్ రెడ్డి, కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించినటువంటి పలు సమస్యలని చర్చించడం జరిగింది పారిశుద్ధ్యము, పనుల పురోగతి, దోమల నివారణ, జనాభా లెక్కలు, త్వరలో మొదలుకానున్న ఎస్ ఐ ఆర్, ఇంటి నెంబర్లు , పార్కుల అభివృద్ధి ఈ సందర్భంగా అభివృద్ధి పడక వేసిందని పనులు కుంటూ పడ్డాయని నతనక నడుస్తున్నాయని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది

## హస్మత్ పేట్ డివిజన్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

. యువత రాజకీయాల్లోకి రావాలి : దండుగుల యాదగిరి



బోయిన్ పల్లి, మే 21.(ప్రజా జ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని హస్మత్ డివిజన్‌లో గురువారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.హస్మత్‌పేట్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షుడు కావేటి మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన



కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దండుగుల యాదగిరి మాట్లాడుతూ యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, ఆధునిక సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుకు కృషి చేస్తోందని తెలిపారు. దేశంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కనకరాజ్ యాదవ్, శ్రీరాములు, షాహెన్, షబ్బీర్, గౌస్, షఫీద్, మల్లేష్, దేవేందర్, సందీప్, అంజద్, అరవింద్ గౌడ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు రాజీవ్ గాంధీ

-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటే శ్రీశైలం


-ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



యాచారం, మే 21 (ప్రజాజ్యోతి): దేశ ప్రజల కోసం అనేక మెరుగైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటే శ్రీశైలం అన్నారు. మోటే శ్రీశైలం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శ్రీశైలం మాట్లాడారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం సమానత్వ స్థాపన కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని చెప్పారు. 40ఏళ్ల వయస్సులోనే దేశ ప్రధానిగా ఐటీ, టెలికాం రంగంలో దేశాన్ని ముందుకు నడిపిన గొప్ప నేత అన్నారు. 21ఏళ్ల ఓటు హక్కును 18 ఏళ్లకే కుదించిన నాయకుడని తెలిపారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన నాయకడని కొనియాడారు. యువతదే దేశ భవిష్యత్ అని నినదించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నోములలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు...

నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



ఇబ్రహీంపట్నం మే 21 ప్రజాజ్యోతి: భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంచాల మండలం, నోముల గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్నాటి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు రమాకాంత్ రెడ్డి, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. భారతదేశ ప్రజల కోసం నిరంతరం తపించే వ్యక్తిగా ప్రజల శ్రేయస్సు కోరుకున్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటేష్, గుండె మౌని మల్లేష్, నోముల మాజీ సర్పంచ్ ముత్యమయ్య, మాజీ ఎంపీటీసీ జయానందం, మాజీ సర్పంచ్ మల్లేష్, వార్డ్ మెంబర్ పల్నాటి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్నాటి యాదయ్య పాశం వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- బందెయ్య దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే





**కొత్తూర్ మే 21 (ప్రజా జ్యోతి):** షాద్ నగర్ రిపోర్టర్ శ్రీనివాస్ తండ్రి బందెయ్య దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. బందయ్య చిత్రపటం వద్ద దశదినకర్మ సందర్భంగా పూలు వేసి నివాళులు అర్పించారు. పరిగి నియోజకవర్గం పూడూరు మండలం కుత్బుల్లాపూర్ గ్రామంలో ఈ సందర్భంగా శ్రీనివాస్ తదితర కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా పరామర్శించారు. బందెయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చావు పుట్టుకలు సహజమని చింతించకుండా వారు చూపిన ఆశయాలను పాటిస్తూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపిటిసి ఆరిఫ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ ముజ్జు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి అమరేందర్ రెడ్డి అదేవిధంగా లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి అదృశ్యం.. అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**అల్వాల్ , మే 21(ప్రజా జ్యోతి ):** అల్వాల్ మచ్చబొల్లారం పరిధిలో ఓ యువతి అనుమానాస్పదంగా అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ అల్వాల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావంతి నగర్, మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన కొత్తపల్లి మంజుల (50), గృహిణి, ఈ నెల 21వ తేదీ సాయంత్రం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె కుమార్తె సునీత (20) ఈ నెల 19వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఇంటి నుండి అదృశ్యమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం తాను స్నానానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి తన కుమార్తె ఇంట్లో కనిపించలేదని, ఆమె దుస్తులు మరియు మొబైల్ ఫోన్ కూడా ఇంట్లో లేవని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు సమీప ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో, స్వగ్రామంలో గాలించినప్పటికీ ఎక్కడా ఆచూకీ లభించలేదన్నారు.
అంతేకాకుండా, తన కుమార్తె గతంలో ప్రవీణ్ అనే యువకుడిని ప్రేమిస్తున్నట్లు తమకు చెప్పిందని, ఈ ఘటనలో అతని ప్రమేయం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తమ కుమార్తెను క్షేమంగా గుర్తించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు ఆధారంగా అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## మల్కాజ్‌గిరి అభివృద్ధిపై సమీక్ష

- ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డీ





**అల్వాల్ , మే 21 (ప్రజా జ్యోతి ):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, చెరువుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పనతో పాటు 2027 జనగణన ప్రక్రియపై సమగ్ర సమీక్ష సమావేశం గురువారం నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డీ ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్‌లో హిందూ స్మశానవాటిక వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ మిషన్ కింద రాంకీ సంస్థ ప్లాస్టిక్ వ్యాపారం నిర్వహిస్తున్న అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారుతున్న చెత్త సమస్యను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు.
నియోజకవర్గంలో పారిశుద్ధ్య నిర్వహణ దయనీయంగా మారిందని, జేసీబీలు, బాబ్‌క్యాట్ వాహనాలు తగినంతగా లేవని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే అదనపు సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే సఫిల్‌గూడ, బండ చెరువు, కొత్త చెరువు, మోతుకులకుంట తదితర చెరువుల్లో గుర్రం తొలగింపు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో భారీ వరద ముప్పు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియను 2002 జనాభా ప్రాతిపదికన నిర్వహిస్తున్న నేపథ్యంలో

## ఉపాధి హామీ కూలీలను అధికంగా సన్నద్ధం చేయాలి

- ఎంపీడీవో రాధా రాణి
- పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలి

యాచారం, మే 21 (ప్రజాజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధారాణి ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఉపాధి హామీ పనుల్లో కూలీలు మరింత సన్నద్ధమయ్యేలా, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఎస్బిఎం పనులు ఇతర పనులపై చర్చించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్ని తరచూ సందర్శిస్తున్నామని ఈ క్రమంలో కూలీల సంఖ్య కొద్దిమేర తగ్గుముఖం పడుతుందని ఉపాధి హామీ పనుల్లో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో సన్నద్ధమయ్యేలా చూడాలని ఆదేశించారు. కూలీలు కోరిన పని కల్పించడంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.





గ్రామాల్లో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని లబ్ధిదారులంతా ఇండ్ల నిర్మాణాలను వేగం చేసేలా చూడాలని చెప్పారు. వెనకబడిన వారిని ప్రోత్సహించాలని చెప్పారు. లబ్ధిదారులంతా స్వచ్ఛభారత్ మిషన్ (ఎస్బిఎం) పనుల్లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు సిబ్బందిచే చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీక్ష సమావేశంలో ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## ఎంఈఎస్ కాలనీలో రూ.33.7 లక్షల సీసీ రోడ్డు పనులకు ఘన శుభారంభం

- హామీ ఇచ్చిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తున్న మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్

**అల్వాల్, మే 21(ప్రజా జ్యోతి):** మచ్చ బొల్లారం 190 డివిజన్ ఎంఈఎస్ కాలనీలో రూ.33 లక్షల 7 వేల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు గురువారం ఘనంగా శుభారంభం జరిగింది. స్థానిక ప్రజల ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్డు సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, 190 ఒ 191 డివిజన్ ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.
ఇప్పటికే రెండు నుండి మూడు నెలల క్రితం కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ (UGD) లైన్ పనులను విజయవంతంగా పూర్తి చేశామని, అప్పట్లోనే డ్రైనేజ్ పనులు పూర్తయ్యాక వెంటనే రోడ్డు పనులు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చామని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు అత్యంత వేగంగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తామని తెలిపారు. కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న రోడ్డు సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా ప్రయాణం కష్టంగా మారేదని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటంతో కాలనీ రూపురేఖలు మారనున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్థానికులు ప్రశంసించారు.





ఈ కార్యక్రమంలో ఎంఈఎస్ కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, రవి, యాకయ్య, సుబ్బారావు, శ్రీనివాస్, కాశీనాథ్, వికాస్, చందు, వివేకానంద్, శ్రీధర్, ప్రతాప్, మధు, సుజాత, శ్వేత, దివ్య, భాను, కావ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవా, బబ్లు, ప్రసాద్, రాజేందర్ యాదవ్, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, వెంకట్, వెంకటేష్ గౌడ్, నరేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్, సురేందర్ తదితరులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అల్వాల్‌లో ఘన నివాళులు

- మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల స్మరణ సభ

**అల్వాల్, మే 21(ప్రజా జ్యోతి):** భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్‌లో గురువారం ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, 190 ఒ 191 డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ ఆధునీకరణలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతకు అవకాశాలు కల్పించడం, సాంకేతిక రంగ అభివృద్ధికి బాటలు వేయడం, గ్రామీణాభివృద్ధి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి ఎన్నో సంస్కరణలు ఆయన పాలనలోనే ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లిన గొప్ప నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.



దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పనిచేస్తాయని స్పష్టం చేశారు.
అల్వాల్ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవా, బబ్లు, ప్రసాద్, రాజేందర్ యాదవ్, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, వెంకట్, వెంకటేష్ గౌడ్, నరేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్, సురేందర్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. నాయకులు రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు







**తలకొండపల్లి,మే 21( ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో నాయకులతో కలిసి ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అడుగుజాడల్లో నడుస్తూ..బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ,క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ సైనికుడు గోలి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో తనదైన శైలిలో నిరుపేదలకు అండగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలను అందిస్తున్నారని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే గొప్ప నాయకుడని పేర్కొన్నారు.గోలి శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి బీఆర్ఎస్ పార్టీకి విశిష్ట సేవలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్,ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య,వివిధ గ్రామాల సర్పంచులు వీరేశలింగం,వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,బాల కుమార్ గౌడ్, వెంకటయ్య యాదవ్,శరత్ చంద్ర, సత్యం,విఠల్, రమేష్,ఏదుల రాజు,యాదయ్య,అశోక్ గౌడ్,శేఖర్ యాదవ్,నరసింహ, ఆంజనేయులు, శ్రీరాములు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## వనస్థలిపురంలో కుటుంబ కలహాలు.. ముగ్గురు అరెస్ట్, సెల్‌ఫోన్లు స్వాధీనం

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసు నెం.944/2026లో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో మృతుడు గురు వెంకటేష్‌పై అతని బావమరిది దొబ్బుల పాండు, భార్య గురు స్వప్న అలియాస్ బేబిమ్మ, స్నేహితుడు ఇరుగు జగదీష్ కలిసి దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది. ఘటన అనంతరం అనుమానం రాకుండా 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినా, అప్పటికే వెంకటేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. డీసీపీ డా. బి. అనురాధ ఐపీఎస్ ఆదేశాలు, ఏసీపీ పి. కాశీ రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఎస్. రవిబాబు, ఎస్ఐ జె. రవి నాయక్ మరియు వనస్థలిపురం పోలీస్ సిబ్బంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## లోన్ యాప్ వేధింపులు.. యువకుడి నుంచి రూ.1.3 లక్షల వసూళ్లు

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లోన్ యాప్ మోసం ఘటన వెలుగులోకి వచ్చింది. మన్సూరాబాద్‌కు చెందిన కే. మురళి కార్తిక్ (19) "ఓపెన్ లిమిట్" యాప్ ద్వారా రూ.53 వేల రుణం తీసుకోగా, అనంతరం బంగ్లాదేశ్ నంబర్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. రుణం చెల్లించినప్పటికీ కుటుంబ సభ్యుల వాట్సాప్ గ్రూపుల్లో మార్ఫింగ్ ఫోటోలు పెడతామని బెదిరించి, బాధితుడి కాంటాక్టులతో గ్రూపులు సృష్టించి చిత్రాలు పోస్టు చేశారు. దీంతో భయాందోళనకు గురైన యువకుడు రూ.1.3 లక్షలకు పైగా చెల్లించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు జతీ.చీశీ.719/2026 కింద దీచీూ సెక్షన్లు 318(4), 319(2)తో పాటు ఐటీ చట్టంలోని 66(జ), 66(ఱ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

**బిజెపి మండల సీనియర్ నాయకుడు రాజు కుమార్ కులకర్ణ**



**బషీరాబాద్ మే 21 (ప్రజా జ్యోతి) :** బషీరాబాద్ మండలానికి 60 లక్షల నిధులు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విడుదల చేశారని మండల సీనియర్ నాయకుడు రాజు కుమార్ కులకర్ణ ఒక ప్రకటన తెలిపారు. మండలంలోని జీవన్గీ, నీళ్లపల్లి, నవల్గా, కొర్విచెడ్, బషీరాబాద్, కాశీంపూర్, మైల్వార్, తదితర గ్రామాలలో బోర్ వెల్స్, సిసి రోడ్స్ నిర్మాణం పనులకు ఈ నిధులు వినియోగించునున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. బషీరాబాద్ మండలానికి 60 లక్షల నిధులు మంజూరు చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రాజు కుమార్ కులకర్ణ పేర్కొన్నారు.

## ఆకస్మికంగా రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మరియు పోలీస్ అధికారులు :





**కొడంగల్ మే 21 ప్రజా జ్యోతి న్యూస్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పరిగి డిఎస్పి, కోడంగల్ సిఐ మరియు ఇతర పోలీస్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులతో పాటు అదనపు కలెక్టర్ గారితో కలిసి కోడంగల్ సర్కిల్ పరిధిలోని దుద్యాల మండలంలోని గౌరారం వరి మిల్లు మరియు బొంరాస్‌పేట్ మండలంలోని బురన్‌పూర్ దుర్గా భవానీ వరి మిల్లును ఆకస్మికంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మిల్లుల యజమానులు, సిబ్బంది మరియు రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ, తూకాల నిర్వహణ, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందుతున్నదా, తూకాల్లో అవకతవకలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. ప్రస్తుతం కొనుగోళ్లు పారదర్శకంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. మిల్లుల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, రైతులను మోసం చేసే దళారులు, అక్రమ కొనుగోళ్లు లేదా తూకాల్లో మోసాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు.

## లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో తడి చెత్త పొడి చెత్త బకెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్




**కుల్కచర్ల మండలం మే21 ( ప్రజా జ్యోతి):** కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో తడి చెత్త పొడి చెత్త బకెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చెత్త వేయకుండా తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా ఇళ్ల దగ్గరే సమకూర్చుకొని వాటిని చెత్త బండిలో వేసి డంపింగ్ యార్డ్ లో వేసే విధంగా గ్రామ సర్పంచ్ గారు కృషి చేస్తున్నారు ప్రతి ఒక్కరూ గ్రామంలో స్వచ్ఛమైన వాతావరణంలో ఉండాలని కాలుష్యాన్ని నియంత్రించాలని ఆరు బయట చెత్త వేయకూడదని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి శారద , వార్డు సభ్యురాలు శివమ్మ, తండావాసులు శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్ , సూరారం శ్రీశైలం ,దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీబాయి, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 26 ఏళ్ల సైనిక సేవకు ఘన వీడ్కోలు

**– దేశ రక్షణలో దుర్గం చెరువు వీరుడు -- పోతురాజు శ్రీనివాస్‌కు గ్రామ ప్రజల ఘన సత్కారం**





**మోమిన్‌పేట్: మే 21(ప్రజా జ్యోతి):** దేశ రక్షణ కోసం తన యవ్వనాన్ని అంకితం చేసి, క్రమశిక్షణతో 26 సంవత్సరాల పాటు భారత ఆర్మీలో విశిష్ట సేవలందించిన దుర్గం చెరువు గ్రామానికి చెందిన పోతురాజు శ్రీనివాస్ ఈరోజు అధికారికంగా పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఆయనకు ఘన స్వాగతం పలికి గ్రామ ప్రజలు, యువకులు, స్నేహితులు ప్రత్యేకంగా సత్కరించారు. పోతురాజు శ్రీనివాస్ తండ్రి చంద్రయ్య. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస్ చిన్ననాటి నుంచే దేశభక్తితో సైన్యంలో చేరి, దేశ సరిహద్దుల్లో ఎన్నో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ తన విధులను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించారు. దేశ భద్రత కోసం కుటుంబాన్ని దూరంగా ఉంచుకుని చేసిన సేవలు గ్రామ ప్రజలకు గర్వకారణమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "దేశం కోసం 26 సంవత్సరాలు సేవ చేయడం సాధారణ విషయం కాదు. పోతురాజు శ్రీనివాస్ లాంటి సైనికులు యువతకు ఆదర్శం. ఆయన సేవలు గ్రామానికే కాదు దేశానికే గర్వకారణం" అని కొనియాడారు.

పదవీ విరమణ అనంతరం స్వగ్రామానికి చేరుకున్న శ్రీనివాస్‌కు గ్రామ యువకులు పూలమాలలు వేసి, బాణాసంచా కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు ఆయనకు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి,**



**మహబూబ్ నగర్ :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ డి.జానకి, గురువారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వాహనాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్‌జిల్లా మార్గాల్లో వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. స్టేషన్‌లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని సూచించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రైతులు రహదారులను వినియోగించే ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని రోడ్లకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ఆరబెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భనలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్, మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా.. ధాన్యం కుప్పలే..



**నిర్మల్ :** ధాన్యాన్ని అమ్ముకొనేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నరు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోపాటు ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం రైతులకు శాపంగా మారుతున్నది. 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో 30 శాతానికి మించి కొనుగోళ్లు జరగలేదు. కొన్ని చోట్ల పేరుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా.. నేటికీ ఒక్క బస్తా కూడా కోనుగోలు చేయలేదు. దీంతో జిల్లాలో ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే కనిపిస్తున్నాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగిలో 1,17,085 ఎకరాల్లో వరి సాగవగా.. 1.83 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా ఇప్పటి వరకు 295 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా.. ఇప్పటివరకు 205 కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. మిగతా సెంటర్లను ప్రారంభించినప్పటికీ హమాలీల కొరత కారణంగా కొనుగోళ్లు జరపడం లేదు. ధాన్యం సేకరణ లక్ష్యం 1.83 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటివరకు 47,136 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఇంకా.. 1,35,864 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. జిల్లా వ్యాప్తంగా కోనుగోళ్లను ప్రారంభించి దాదాపు 20 రోజులు అవుతున్నా.. ఇప్పటి వరకు కేవలం 30 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ.112 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.42 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారు. అంటే ఇంకా రూ.70 కోట్ల వరకు రైతులకు చెల్లించాలి.

**పేరుకుపోయిన వడ్ల కుప్పలు**

ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ఎటు చూసినా వడ్ల కుప్పలే దర్శనమిస్తున్నాయి. కొనుగోలు సెంటర్ల వద్ద రైతులు వడ్లను తీసుకొచ్చి కుప్పలుగా పోశారు. ఒకవైపు ఉరుములు మెరుపులతో వాతావరణం ఒక్కసారిగా మారిపోతుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతో రైతులు వడ్ల కుప్పలపై టార్పాలిన్లను కప్పి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పక్షం రోజులుగా ఇక్కడి సెంటర్‌కు వడ్లను తీసుకొచ్చామని, ఇప్పటి వరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని నిర్మల్ మండలం ముజ్గి గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. ఎప్పుడు కొంటారోనని ఎదురుచూస్తూ రోజుల తరబడి వడ్ల కుప్పల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. అకాల వర్షాల ముప్పుతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. హమాలీల కొరత కారణంగా కొనుగోళ్లు చేపట్టలేకపోతున్నామని నిర్వాహకులు పేర్కొంటున్నారు. కనీసం గన్నీ బ్యాగులైనా ఇస్తే తామే వడ్లను నింపుకుంటామని రైతులు మొర పెట్టుకున్నా.. కొన్నిచోట్ల కేంద్రాల నిర్వాహకులు బ్యాగులు ఇవ్వడం లేదు. మరోవైపు వడ్లను తరలించేందుకు లారీల కొరత ఉన్న కారణంగా కావాలనే కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇబ్బడి ముబ్బడిగా వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకొనేందుకు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. ఇలా అనేక రకాల కొర్రీలతో కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగుతున్నది. గత కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని రైతులు మండిపడుతున్నారు.

**నిర్మల్ జిల్లాలో..**

ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం : 1.83 లక్షల మెట్రిక్ టన్నులు
కొనుగోలు చేసింది : 47,136 మెట్రిక్ టన్నులు
కొనాల్సింది : 1,35,864 మెట్రిక్ టన్నులు


## రూ 7.90 కోట్ల ఆర్థిక మోసం

**కంపెనీ నిధులను సొంత అకౌంట్లో వేసుకున్న అకౌంటెంట్ హెడ్**
**చోరీ చేసిన నిధులను షేర్ మార్కెట్లోకి మళ్లించిన హనుమండ్ల లక్ష్మణ్**
**కొత్తూరు పోలీసులను అభినందించిన డిసిపి శిరీష**





**కొత్తూర్ మే 21 (ప్రజా జ్యోతి)** కొత్తూరులోని ఓ కంపెనీలో భారీ ఆర్థిక మోసం వెలుగు చూసింది. ఈ సంఘటన మండల పరిధిలోని తీగాపూర్ లో ఉన్న ఆర్ఎం కన్వర్టర్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగింది.వివరాలను షాద్నగర్ డిసిపి పద్మజ వెల్లడించారు.మండల పరిధిలోని తీగాపూర్ లో ఉన్న ఆర్ఎం కన్వర్టర్ ప్రైవేట్ లిమిటెడ్లో హనుమాన్ల లక్ష్మణ్ అనే వ్యక్తి ఫైనాన్స్ అండ్ అకౌంటెంట్ హెడ్ గా గత ఆరు నెలలుగా పనిచేస్తున్నాడు.అయితే నిందితుడు సంస్థకు చెందిన రూ. 7,90,27,915 లను తన వ్యక్తిగత ఖాతాకు మళ్ళించినట్లు గుర్తించారు.అనంతరం ఆ డబ్బును షేర్ మార్కెట్లో పెట్టుబడి రూపంలో పెట్టాడని విచారణలో తేలింది.నిందితుడు హనుమండ్ల లక్ష్మన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టు ఎదుట హాజరు పరిచారు.కేసును చేదించిన సీఐ నర్సయ్య టీంను డిసిపి పద్మజ అభినందించారు.ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రియల్ పహిల్వాన్స్.. వాళ్లను బతిమాలాల్సి వచ్చింది



మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ రామ్ చరణ్ డిఫరెంట్ పాత్రల్లో అభిమానులను మెప్పించనున్నారు. ఉ?ప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఏ క్రీడ ఆడాలన్నా పెద్దినే అనే స్పోర్ట్స్ కాన్సెప్ట్ ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోంది. ఈ మూవీని స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెద్ది మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబుతో రామ్ చరణ్ తన అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా రెజ్లర్లతో సీన్ల గురించి వివరించారు. ఇసుకలో, ఎండలో షూటింగ్ చాలా కష్టంగా అనిపించలేదా అని బుచ్చిబాబ.. చెర్రీని ప్రశ్నించారు. దీనికి రామ్ చరణ్ బదులిస్తూ నేనైతే చాలా బాగా ఎంజాయ్ చేశానని అన్నారు. కష్టమైన పనిని ఇష్టంగా చేస్తే ఎలాంటి అలసట రాదన్నారు. అయితే కుస్తీలో చేయి పట్టి అదురు రావడంతో మా పాపను కూడా ఎత్తుకోలేకపోయానని తెలిపారు. మీరు నిజమైన పహిల్వాన్లను పెట్టారని రామ్ చరణ్ అన్నారు. వాళ్లు నటించమంటే.. రియల్‌గా ఆడేస్తున్నారని రామ్ చరణ్ గుర్తు చేశారు. తర్వాత మళ్లీ సారీ చెబుతున్నారని తెలిపారు. ఎందుకంటే వాళ్లలో నిజమైన స్పోర్ట్స్ మ్యాన్ స్పిరిట్ అనేది వాళ్లలో ఉంటుందని చెర్రీ వివరించారు. యాక్టింగ్ చేయమంటే వారికి అది రాదని అన్నారు. కాగా.. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో శృతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెప్పించనుంది.





# 'డ్రాగన్' మూవీ క్రేజీ అప్‌డేట్.. ఎన్టీఆర్ తమ్ముడిగా బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా!

జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ ఎపిక్ 'డ్రాగన్' సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఒక కీలకమైన పాత్ర కోసం మొదట మలయాళ స్టార్ హీరో టోవినో థామస్‌ను అనుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు చాలా ఎక్కువ రోజులు కాల్‌షీట్స్ కేటాయించాల్సి రావడం, దానివల్ల తన మిగతా మలయాళ ప్రాజెక్టులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో టోవినో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా.. అతడి పోషించే పాత్రలో బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా నటించినట్లు తెలుస్తుంది. 'జుబిలీ', 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' వంటి వెబ్ సిరీస్‌లతో మెప్పించిన సిద్ధాంత్ గుప్తా ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ చిత్రంలో సిద్ధాంత్ గుప్తా 'బాబీ సర్కార్' అనే పాత్రలో కనిపించబోతుండగా.. ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి 'వజీర్' (ముఖ్య సూత్రధారి)గా వ్యవహరించే ఈ క్యారెక్టర్, సినిమాలో ఎన్టీఆర్ పోషిస్తున్న 'లూగర్' అనే పాత్రకు సోదరుడిగా ఉంటుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ అత్యంత క్రూరమైన స్మగ్లింగ్ సిండికేట్ అసోసియేట్ పాత్రలో కనిపించబోతున్నారు. అనిల్ కపూర్ రఘువీర్ రాథోడ్‌గా నటిస్తుండగా, రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. బిజు మీనన్, ఖుష్బూ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ యాక్షన్ విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# క్రైమ్ థ్రిల్లర్‌గా బాబీ డియోల్ 'బందర్'.. ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.



# 'పదేళ్లలో 55 ట్రాన్స్‌ఫర్స్'.. ఆసక్తిగా టీజర్

టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ రీ ఎంట్రీ ఇస్తోన్న లేటేస్ట్ మూవీ ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు. అప్పట్లో పెళ్లి, మనసిచ్చి చూడు లాంటి సూపర్ హిట్స్ అందుకున్న వడ్డే నవీన్ కొన్నేళ్ల తర్వాత కనుమరుగైపోయాడు. మళ్లీ గ్రాండ్‌గా రీ ఎంట్రీ ఇస్తున్నాడు. దాదాపు పదేళ్ల విరామం హీరోగా మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాకు కమల్‌తేజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో రాశీసింగ్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ఓ కానిస్టేబుల్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరి మాట వినని రెబల్ కానిస్టేబుల్‌గా పాత్రలో వడ్డే నవీన్ కనిపించనున్నట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ మూవీ జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఇష్టం లేకున్నా ఆ సినిమాలో నటించా.. హీరో వేణు



1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు. అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com